గురుకులాలు, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేస్తున్న కూరెళ్ల మహేశ్‌కుమార్

మలక్‌పేట, అక్టోబర్ 27: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని కోరుతూ తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్ ఆదివారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేశారు. మూడేండ్లుగా స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, ఏడేండ్లుగా మెస్‌చార్జీలు పెంచకపోవటంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తున్నదన్నారు. అదేవిధంగా గురుకులాలకు, హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్‌కు విన్నవించారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరల పంపిణీ

జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 5లోని దుర్గాభవానీనగర్ బస్తీలో దీపావళి సందర్భంగా జీహెచ్‌ఎంసీ స్వీపర్లకు బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చీరలు పంపిణీ చేశారు. బస్తీ అధ్యక్షుడు వి. గౌడ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి జానీనాయక్, ఆర్.పాండు నాయక్, శ్రీనూనాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- బంజారాహిల్స్

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు లబ్ధి

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



శ్రీలత కుటుంబసభ్యులకు ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 27 : సీఎం సహాయనిధితో ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతున్నదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ కాస్‌బాగ్ హయత్‌నగర్‌కు చెందిన శ్రీలత గుండె జబ్బుతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆశ్రయించింది. ఎమ్మెల్యే సహకారంతో శ్రీలత సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలి భర్త నాగరాజుకు ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి మృతి

అంబర్‌పేట, అక్టోబర్ 27 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎస్. ఇంద్రసేనారెడ్డి(81) మృతిచెందారు. ఆదివారం సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో మధ్యాహ్నం ఒంటిగంటసమయంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇంద్రసేనారెడ్డి కాలేజీ రోజుల్లో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. 1960లో ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 1972లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా, 1975 లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, ఏఐసీసీ సభ్యుడి గా పని చేశారు. మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య మంత్రివర్గంలో మొదటి రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా, 1982-83లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్, ఏపీఐడీసీ చైర్మన్‌గా విశేష సేవలందించారు. ఇంద్రసేన్‌కు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు సోదరుడు హరినాథ్‌రెడ్డి తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

శంషాబాద్ టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. మండలాధ్యక్షుడిగా డి.బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నాను, ఉపాధ్యాక్షుడిగా కే శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం. లక్ష్మి, కోశాధికారిగా డి.వెంకటేశ్, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, మంజుల, జ్యోతి, పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణలతను ఎన్నుకున్నారు.

- శంషాబాద్ రూరల్

వేదమంటే భగవత్ స్వరూపం

రవీంద్రభారతి,అక్టోబర్ 27 : జ్ఞానాభివృద్ధికి సోపానం భగద్గీత అని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ అభినవోద్దం డ విద్యాశంకర భారతి స్వామి అన్నారు. రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సత్కళాభారతి సంస్థ 28వ వార్షికోత్సవం సందర్భంగా 'వేదాశీర్వచనమ్' కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందమంది పండితులు వేదపఠనం చేశారు. అనంతరం పండితులను సత్కరించి స్వామిజీ ఆశీస్సులు అందజేశారు. ముఖ్య అతిథులుగా పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి హాజరై మాట్లాడుతూ.. మన భారతీయ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కోలేటి దామోదర్‌గుప్తా, ఎస్.రాజమౌళి, పి.వెంకటేశ్వర్లు, సత్కళాభారతి సత్యనారాయణ తదితరులతో కలిసి వందమంది వేదపండితులను సత్కరించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య గురువు డాక్టర్ విమల నీలం శిష్యబృందంచే ప్రాచీన కూచిపూడి నృత్యప్రదర్శన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వెంపటి చిన్న సత్యం కుమార్తె కామేశ్వరి, బాల త్రిపుర సుందరి, పసుమర్తి వెంకటేశ్వర శర్మ, డా.పసుమర్తి శ్రీనివాస్‌శర్మ, హిరో శ్రీనివాస్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి డాక్టర్ విమల నీలం శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రారంభించారు.

- రవీంద్రభారతి,అక్టోబర్ 27

'నానీ కిరణాలు' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య ఎన్.గోపీ

రవీంద్రభారతి,అక్టోబర్ 27 : కంచనపల్లి రవికాంత్ రచించిన 'నానీ కిరణాలు' గ్రంథావిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య ఎన్.గోపీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నానీ కిరణాలు' కవితా సంపుటిలో ఎంతో వస్తు వైవిధ్యం ఉందన్నారు. రవికాంత్ కవిత్వంలో మహిళల పట్ల సానుభూతి కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య సూర్యధనంజయ్, డా.ఎస్.రఘు, అడిషన్ కలెక్టర్ జి.శ్యాంప్రసాద్‌లాల్, హరీశ్‌గౌడ్, తగుళ్ల గోపాల్, వెంకటేశ్వరరెడ్డి, రఘవీర్, ప్రతాప్, దాసోజు లలిత, కూరెళ్ల శ్రీనివాస్, శంకర్ కార్టూనిస్ట్ బంగారు బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై విస్తృత ప్రచారం

రెవెన్యూబోర్డు కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆయుష్ అధికారులు

సైదాబాద్, అక్టోబర్ 27 : కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తు(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హెరిటేజ్) ఆయుష్‌లో సంస్థ 9వ ఆయుర్వేద దినోత్సవం-24ను పురస్కరించుకొని 'ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్' అనే నినాదంతో ఆయుర్వేదం ప్రచారం, అవగాహన కోసం వాక్ ఫర్ ఆయుర్వేద ర్యాలీ నిర్వహించారు. ఆదివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో స్థానిక కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ ర్యాలీని ప్రారంభించారు.

కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువకులు, సీనియర్ సిటిజన్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఉప్పల్, అక్టోబర్ 27 : చర్లపల్లి కేంద్ర కారాగారంలో వికాస తరంగణి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించి ఖైదీలు, సిబ్బంది కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. ఆదివారం కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జైలు సూపరింటెండెంట్ రామచంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు, జైలు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా సుమారు 950మంది ఖైదీలు, 250 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు, వైద్యులు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

పాండు ముదిరాజ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కందుకూరు, అక్టోబర్ 27 : ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముదిరాజ్ సంఘం మండల నూతన అధ్యక్షుడు, మాజీ డైరెక్టర్ పిట్టల పాండుముదిరాజ్ తెలిపారు. ఆదివారం మం డలకేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ముదిరాజ్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని దన్నారం గ్రామానికి చెందిన పిట్టల పాండు ముదిరాజ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులను నమ్ముకొని జీవిస్తున్న ముదిరాజ్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మత్స్యకారులకు సబ్సిడీపై వల, మోపెడ్ ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు బాబురావు ముదిరాజ్, దశరథ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ రాములు ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, శ్రీహరి ముదిరాజ్, ఢిల్లీ శ్రీధర్, జయేందర్, వెంకటేశ్, లింగం, యాదయ్య, సురేందర్, ఉదయ్, జంగయ్య, కుమార్‌తోపాటు వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి వార్షికోత్సవం

రామాలయం బస్తీలో బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, అక్టోబర్ 27 : బొడ్రాయి పోతలింగన్నస్వామి గ్రామానికి ఎంతో ముఖ్యమైన దైవమని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసారాంబాగ్ రామాలయం బస్తీలోని బొడ్రాయి పోతలింగన్నస్వామి ఐదో వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ రక్షణకు, ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు బొడ్రాయిని ప్రతిష్ఠిస్తారని అన్నారు.

కార్యక్రమంలో డివిజన్ నాయకుడు బొక్క మధుసూదన్‌రెడ్డి, కమిటీ సభ్యులు, బస్తీవాసులు వీరేశం, సురేందర్, నరసింహ, అజయ్‌ప్రకాశ్, నరహరి, బల్వంత్, ధన్‌రాజ్, కుమార్, భరత్, హరీశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిన్ బధిరుల ఆశ్రమంలో అన్నదానం

బధిర చిన్నారులకు అన్నదానం చేస్తున్న సుజాత, హరిప్రియ తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 27 : మలక్‌పేట్ బీ బ్లాక్‌లోని ఫిన్ బధిరుల ఆశ్రమంలో విద్యార్థులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బంజారా మహిళా సొసైటీ సుజాత, హరిప్రియ, డాక్టర్ ఆనంద్ సంయుక్తంగా చిన్నారులకు అన్నదానం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా డాక్టర్ ఆనంద్, డాక్టర్ పూర్ణిమ, సుజాత, హరిప్రియ మిత్రబృందం గత ఆరేళ్లుగా అన్నదానం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. బధిర ఆశ్రమ నిర్వాహకులు వారిని అభినందించారు.

మౌలిక వసతుల కల్పనపైనే దృష్టి : కార్పొరేటర్

లక్ష్మీప్రియకాలనీలో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 27 : డివిజన్‌లోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని లక్ష్మీప్రియ కాలనీలో ప్రజలతో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్ సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఆయన వెంట కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరిగౌడ్, కాలనీవాసులు ఉన్నారు.

ఉద్యోగం రాలేదని మనస్తాపంతో వ్యక్తి అదృశ్యం

అదృశ్యమైన రవి(ఫైల్)

హయత్‌నగర్, అక్టోబర్ 27 : టీచర్ ఉద్యోగం రాలేదని మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేటకు చెందిన మొలుగూరి రవి(35), నర్మద దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. రవి కొంతకాలంగా డీఎస్సీ కోసం ప్రిపేర్ అయినప్పటికీ టీచర్ జాబ్ రాక పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లోనే ఉంటూ సరిగా మాట్లాడకుండా ఒంటరిగా ఉంటున్నాడు. శనివారం ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిన రవి సాయంత్రానికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు అతడి కోసం చుట్టుపక్కల వెతికి, బంధువుల వద్ద ఆరా తీసినప్పటికీ ఆచూకీ దొరకలేదు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

హెచ్‌సీయూ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం

కొండాపూర్, అక్టోబర్ 27 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించింది. శనివారం రాత్రి వెలువడిన ఎన్నికల ఫలితాల్లో యూనియన్‌లో కీలకమైన పదవులను ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూతో కూడిన ఎస్ఎఫ్ఐ కూటమి ఐదు పదవులను గెలుచుకోగా, ఎన్ఎస్‌యూఐ కూటమి ఒక్క పదవిని దక్కించుకున్నది. శనివారం ఉదయం 10 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవ్వగా.. అర్ధరాత్రి వరకు కొనసాగింది. అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్, స్వతంత్ర అభ్యర్థి ఆకాశ్ మధ్య పోటీ ఉత్కంఠగా సాగింది. చివరకు 18 ఓట్ల మెజార్టీతో ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్ గెలుపొందాడు. ఉపాధ్యక్షుడిగా ఆకాశ్‌కుమార్ విజయం సాధించారు.

హుండీలో నగదు అపహరణ.. దుండగుల కోసం పోలీసుల గాలింపు

● ఇద్దరు నిందితుల గుర్తింపు ● సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలన

మన్సూరాబాద్, అక్టోబర్ 27: మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయంలోకి చొరబడిన దుండగులు హుండీలోని నగదును అపహరించుకుపోయిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణను ఎల్బీనగర్ పోలీసులు వేగవంతం చేశారు. దేవాలయంలోకి చొరబడిన ఇద్దరు చోరీకి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. వివరాల్లోకి వెళ్తే.. మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయ సూపర్‌వైజర్ లింగయ్య రోజు మాదిరిగానే ఈనెల 25న రాత్రి 8 గంటల సమయంలో గుడికి తాళం వేసి వెళ్లి మరుసటి రోజు ఉదయం 5:30 గంటలకు దేవాలయానికి వచ్చాడు. దేవాలయం గేటు తెరచి ఉన్న విషయాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా హుండీ కనిపించలేదు. గుడి వెనుక హుండీ పగులగొట్టి ఉండటంతోపాటు, అందులోని సుమారు రూ. 30 వేల నగదును దుండగులు అపహరించుకుపోయినట్లు గుర్తించి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్‌తో పాటు క్లూస్‌టీంను రప్పించి సంఘటనా స్థలంలో కొంత సమాచారాన్ని సేకరించారు. ఇద్దరు వ్యక్తులు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బైక్‌పై గుడి వద్దకు వచ్చి లోనికి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు.

నిందితులు పాత నేరస్తులై ఉంటారేమోనన్న కోణంలో విచారణ జరుపుతున్నారు. దేవాలయ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎల్బీ నగర్ పోలీసులు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఉప్పల్, అక్టోబర్ 27:రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాచారంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలకు పోరాటం చేయాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌రావు, అరుణ్, మనీష్, మ్యాథీస్, శివ, రాజు పాల్గొన్నారు.

ఇంద్రప్రస్థ కాలనీ ఫేజ్-2 నూతన కమిటీ

వనస్థలిపురం, అక్టోబర్ 27 : హస్తినాపురం డివిజన్ ఇంద్రప్రస్థకాలనీ ఫేజ్-2 నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్తయ్య, సహాయ కార్యదర్శిగా రాహుల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధికారిగా అంజన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు కాలనీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు.

సమన్వయంతో అభివృద్ధి పథంలో నడుద్దాం..

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 27: సమన్వయంతో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించుకుందామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యేను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రేమావతిపేట్, వాంబేకాలనీ, ఆవ్కో కాలనీ, మార్కండేయ నగర్, సాయిబాబానగర్ కాలనీ, బాబు ల్‌రెడ్డి నగర్ కాలనీల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీలు, బస్తీల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ కులగణనకు కృషి చేయాలి



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్, తదితరులు

కాచిగూడ, అక్టోబర్ 27: జనగణనలో కులగణన పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న బీసీ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి పరిష్కరించేలా కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనగణనలో కులగణన పూర్తి చేయాలని కోరుతూ ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, క్రీమిలేయర్ విధానాన్ని వెంటనే రద్దు చేసేలా, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, ఉదయ్‌కుమార్, విజయ్‌కుమార్ ముదిరాజ్, హరితిలక్‌సింగ్ పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో పూజలు

మైలార్‌దేవ్‌పల్లి : అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని పురాతన దుర్గామాత ఆలయ పునరుద్ధరణ పనులను ఆదివారం ప్రారంభించారు. గర్భాలయంలోని విగ్రహాన్ని గోమాత ద్వారా తీయించారు. వేద పండితులు మహేశ్, భవాని ఆధ్వర్యంలో పూజ లు చేశారు. శెట్టిగారి వసంతరావు సుజాత దంపతులు, శెట్టిగారి రమేశ్, నరేందర్, కొలన్ సుభాష్‌రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి,మ్యాడం రామేశ్వరరావు, ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొండ్ర నర్సింహ, మల్లారెడ్డి, కొమురయ్య, నర్సింహ, విజయ్‌కుమార్, జెవంత్, కళావతి, రవి, శ్రీను, హరి, పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా శివరాంరెడ్డి

కందుకూరు, అక్టోబర్ 27 : మండలంలోని దాసర్లపల్లి గ్రామ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా జంబుల శివరాంరెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామస్తులు సమావేశమై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా శివరాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా మీగడి నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా కండూరి యుగేంధర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు.ప్రతి యేటా దుర్గామాత ఉత్సవాలను పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించాలని గ్రామస్తులు తీర్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శివరాంరెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి దయతో నవ రాత్రులను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్ర